వలంటీర్ వ్యవస్థ ముమ్మాటికీ చట్ట విరుద్ధం

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో కొనసాగుతున్న వాలంటీర్,సచివాలయం వ్యవస్థలు ముమ్మాటికీ రాజ్యాంగ పరంగానూ, చట్ట విరుద్ధ వ్యవస్థలని గ్రామ స్వరాజ్య సాధన సమితి అధ్యక్షుడు జి.వీరభద్రాచారి పేర్కొన్నారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ రెండు వ్యవస్థలు పంచాయితీ వ్యవస్థను మింగేసాయని, సర్పంచ్, పాలకవర్గ అధికారాలకు గండి కొట్టి గ్రామ స్థాయిలో అంతా తామే అన్నట్లు పాలన సాగుతుందన్నారు. ఈ విషయంలో జన సేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు సబబే నని అన్నారు. విధి విధానాలు, జవాబుదారీ తనం లేని స్వచ్ఛంద సేవకులుగా పేర్కొంటూ, ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, పంపిణీ లాంటి అనేక కార్యక్రమాలకు పంచాయితీల స్థానంలో బాధ్యులను చేసి పౌరుల రహస్య సమాచార సేకరణ చేయడం ద్వారా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ఎస్సీలు పాదయాత్రలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర- వెలిగండ్ల: యువగలం పాదయాత్రలో ఎస్సీలు భాగస్వాములు కావాలని టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య అన్నారు. ఆదివారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో టిడిపి ఎస్సీలతో సమావేశం నిర్వహించారు. మాజీ అధ్యక్షులు యద్దనపూడి సాల్మన్ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎస్సీల పరిస్థితి అధ్వానంగా తయారైందని మనస్మృతి ధర్మం ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతుందని 27 పథకాలను నిర్దాక్షిణ్యంగా రద్దుచేసి ఎస్సీలను రాష్ట్రంలో అనాథలను చేశారని ఇటువంటి ముఖ్యమంత్రిని ఈ రాష్ట్రం నుంచి సాగనంపకపోతే ఎస్సీల పరిస్థితి అధ్వానంగా తయారవుతుందని ఎక్కడ చూసినా ఈ సామాజిక వర్గాలను చంపుతూ బెదిరిస్తున్నారని అన్నారు. ఐటిడిపి గోన దేవ, మల్లెల అంకయ్య,కుమ్మరి కుంట ఇశ్రాయేలు,బండి శీను, జుటికే కొండయ్య, తగరం సురేష్, మన్నేపల్లి మనోహర్, జక్కుల వీరనారాయణ పాల్గొన్నారు.

మణిపూర్‌లో క్రైస్తవులపై దాడి అమానుషం

విశాలాంధ్ర -కనిగిరి : ఇటీవల మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరిగిన మతోన్మాదుల మారణ హోమంతో వందలాది చర్చిలు, వేల గృహాలు దహనం చేయడంపై నిరసిస్తూ ఆదివారం పామూరు బస్టాండ్ కూడలిలో కనిగిరి దుర్గం బాప్టిస్ట్ చర్చ్ చైర్మన్ గంట విద్యాసాగర్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరీ సోదరులు శాంతియుత నిరసన తెలిపారు. ఈ దాడులను ఆపాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం వీడాలని బాధితులకు రక్షణ కల్పించాలని కోరారు. క్రైస్తవ సోదరులు ప్లేకారులతో మానవహారంగా ఏర్పడి అక్కడ జరుగుతున్న దాడులు ఆపాలని కోరారు. ఇటీవల కొన్నిరాష్ట్రాల్లో క్రైస్తవులు, దైవ సేవకులపై దాడులు చేయటము వారిని చంపటం హింసించటం చర్చిలు తగలబెట్టడం జరుగుతున్నదని, క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందని వారి కొరకు ప్రార్థనలు చేశారు. మణిపూర్‌లో ఉన్నటువంటి క్రైస్తవులకు సంఘీభావం తెలుపుతూ ధైర్యంగా ఉండాలని వారి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంఘ సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి ప్రభు మనోహర్ దాస్ ప్రార్థనతో ఈ కార్యక్రమం ముగిసింది. సెక్రటరీ తాతపూడి సర్వోన్నత కుమార్, ట్రెజరర్ వైడి రత్నకుమార్, జి అశోక్ విజయ భాస్కర్, కే ప్రశాంత్, వై వెస్లీ,తెళ్ళ రాజేంద్ర, తాతపూడి శామ్యూల్ విల్ ఫ్రెడ్, యూత్ డైరెక్టర్ గోన సదానందం ,దానిబాబు, కమల మనోహర్ దాన్, మరియు దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

మత్తెక్కిస్తున్న మొబైల్ గేమ్స్

- స్మార్ట్ ఫోన్ వాడకం మితిమీరితే మరింత ప్రమాదకరమే
- చదువును పక్కనపెట్టి మొబైల్‌తోనే కాలక్షేపం
- ఆన్లైన్ క్లాసుల పేరుతో ఆటలు చాటింగులు
- స్మార్ట్ ఫోన్‌లకు బానిసలు అవుతున్న విద్యార్థులు యువత
- జాగ్రత్త పడకపోతే ప్రమాదమే అంటున్న వైద్యులు
- యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న వైనం

విశాలాంధ్ర -పీసీపల్లి : అరచేతుల్లో ప్రపంచంలో వింతలు విశేషాలు చూసే ఇంటర్నెట్లో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి కానీ నేటి యువత విద్యార్థుల్లో మొబైల్ ఫోన్ వినియోగంపై సరైన అవగాహన లేకపోవడంతో స్మార్ట్ ఫోన్లలో చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారు పిల్లలు అడగగానే వారి తల్లిదండ్రులు ఖరీదైన మొబైల్స్ కంప్యూటర్లు కొనుగోలు చేస్తున్నారు. వాటిని పిల్లలు యువత దేనికి వినియోగిస్తున్నారో తల్లిదండ్రులు కనీస పర్యవేక్షణ కూడా ఉంచకపోవడంతో పిల్లలు విద్యార్థులు అశ్లీలం వైపు ఆకర్షితులవుతున్నారు తెలియని వయసులో జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారు ఆన్లైన్ క్లాసులు పేరుతో మొబైల్ ఫోన్ల వాడకం మరింత పెరిగింది విద్యార్థులు చిన్నారులు మొబైల్ ఫోన్స్ ల్యాబ్ ట్యాబ్ లకుమరింత దగ్గరయ్యారు పిల్లలు మీతో స్మార్ట్ ఫోన్లలో గూగుల్ వెబ్సైట్లో లాగిన్ అయ్యి అశ్లీలం వైపు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు మొబైల్ గేమ్స్ చాటింగులు అనవసర వీడియోలు వైపు మల్లుతూ కాలక్షేపం చేస్తున్నారు. కొన్ని యాప్ గేమ్స్ తో సామూహికంగా ఆడుకునే విసులుబాటు ఉంది ఎవరి ఇంటి వద్ద వారి నుండి ఒక గ్రూపుగా ఏర్పడి ఆడుకునే సౌకర్యం ఉండడంతో విద్యార్థులు యువత ఇంటర్నెట్లో ఉంటూ ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ పోటాపోటీగా మొబైల్ గేమ్స్ ఆడుతున్నారు సమయం దొరికితే చాలు మొబైల్లో లీనమైపోతున్నారు పక్కవారితోనే కాదు పరిసరాలను కూడా గమనించడం లేదు ఆన్లైన్ విద్య పుణ్యమా అని విద్యార్థులు తిండి నిద్ర నీళ్లను సైతం మరిచి ఇంటర్నెట్ కు బానిసలు అవుతున్నారు తల్లిదండ్రులు పిలిచినా పట్టించుకోని పరిస్థితి నెలకొంది రాని రాను ఈ పరిస్థితి విద్యార్థులపై తీవ్రంగా చూపే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు మానసిక సమస్యలు అధికంగా తలెత్తి మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి కంటే దారుణంగా తయారయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచిస్తున్నారు మొబైల్ గేమ్స్ కు బానిసలుగా మారి మానసిక రుగ్మతులకు లోనవుతున్నారు మానసిక స్థితిని కోల్పోతున్నారు తల్లిదండ్రులు గట్టిగా మందలిస్తే ఇంట్లో వస్తువులను పగలగొట్టడం తల్లిదండ్రులపై తిరగబడటం మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడడం వంటి సంఘటనలు అనేక ఉన్నాయి. అంతేకాదు తెలియని స్థితిలో హత్య చేసే పరిస్థితిలోకి వెళ్ళిపోతున్నారంటే మొబైల్ గేమ్స్ ఎంత ప్రమాదకరమో ఆలోచించాలి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మానసిక నిపుణులు వైద్యులు తెలియజేస్తున్నారు సోషల్ మీడియాలో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకుమించి దుష్ఫలితాలు ఉన్నాయనేది వాస్తవం.

స్మార్ట్ ఫోన్ అతిగా వాడితే జాగ్రత్త

ప్రస్తుత పరిస్థితుల్లో మానవుడు ఒక్క పూట అన్నం లేకుండా నేను ఉంటున్నాడేమో కానీ స్మార్ట్ ఫోన్ లేకుండా మాత్రం ఒక గంట కూడా ఉండటం లేదని నిపుణులు సూచిస్తున్నారు నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి ఒకటి లేదా రెండు మొబైల్ ఫోన్లు వాడటం సర్వసాధారణమైపోయింది కానీ మొబైల్స్ గేమ్స్ కొన్ని అత్యవసర సమయాల్లో అవసరం ఉన్న వరకు మాత్రమే వినియోగించాలన్న విషయం ఎవరికీ తెలియదు. ఒక్కో నెలకి 300 రూపాయలు పెట్టి రీఛార్జ్ చేస్తే రోజుకి 1.5 జీబీ డేటా ఉచిత కాల్స్ వెళ్తున్నాయని ఎవరికి పడితే వారి మొబైల్ కు ఫోన్ చేసి గంటల గంటలు అతిగా మాట్లాడుతున్నారు మరి ఎక్కువ సేపు మొబైల్ ఫోన్ వాడితే రేడియేషన్ ద్వారా మెదడుకు హాని కలిగే అవకాశం ఉంది దీంతో తల ముక్కు గొంతు మరికొన్ని అవయవాలు లింఫోమా క్యాన్సర్ వ్యాధికి కారణం అవుతున్నాయి.

చిన్నపిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వద్దు

తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం కారణంగా కొందరు తల్లిదండ్రులు పిల్లలపై అతి ప్రేమ చూపిస్తూ వారు ఏం చేసినా సమర్థించే ధోరణి పెరిగింది కొందరు తల్లిదండ్రులు తమ పనులు చేసుకునే విషయంలో చిన్న పిల్లలకు మొబైల్ గేమ్స్ లో గేమ్స్ ఓపెన్ చేసి ఇస్తుంటారు ఈ విధంగా పిల్లలకు ఫోన్ ఇచ్చి పిల్లలను వీటికి బానిసలు చేస్తున్నారు మొబైల్ ఫోన్లకు బానిసలైన పిల్లలు ప్రతి విషయానికి మొబైల్ ఫోన్ కోసం మారం చేస్తూ అన్నం తినేటప్పుడు నిద్రపోయేటప్పుడు అధికంగా మారం చేస్తున్నారు చేసేది లేక పిల్లలకు మొబైల్ ఫోన్లో యూట్యూబ్ లో ఓపెన్ చేసి రైమ్స్ తదితర ఆటలాడుతూ కాలక్షేపం చేస్తున్నారు. ప్రస్తుతం మారిన జీవన విధానంలో తల్లిదండ్రులు పిల్లలతో గడపడానికి కూడా అవకాశం లేకుండా పోతుంది. ఇప్పటికైనా తల్లిదండ్రులు మారం చేస్తున్న చిన్నపిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలి

- తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్

విశాలాంధ్ర -కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగే నారా లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని కనిగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఆదివారం అన్నారు. కనిగిరి నియోజకవర్గం నుంచి భారీగా ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. వైసిపి పాలనలో నిత్యావసర ధరలు పెరిగి ప్రజలందరూ విసిగి వేసారి పోయి ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలం దరూ మద్దతు పలికి ఉగ్ర నరసింహారెడ్డికి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. కనిగిరి నియోజక వర్గంలో 18, 19, 20 తేదీల్లో జరుగు యువగళం పాదయాత్ర, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

మూఢ నమ్మకాల నిర్మూలనతోనే సమాజాభివృద్ధి

- ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకట సుబ్బయ్య

మాట్లాడుతున్న ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక మల్లయ్య లింగం భవనంలో ఆసరా ఆధ్వర్యములో జరిగిన సదస్సులో ముఖ్య వక్తగా హేతువాద సంఘ రాష్ట్రాధ్యక్షుడు నార్నెవెంకటసుబ్బయ్య మాట్లడుతూ మూఢ నమ్మకాలు ఒక విష సర్పంలా సమాజాన్ని పీక్కుతింటున్నాయని, ఎంత చదువుకున్నా కూడా ఆభావజాలం నుండి బయటపడలేక పోతున్నారని, ఉదాహరణగా నిన్న శ్రీహరికోటలో ఇస్రో చైర్మన్ రాకెట్ పయికి పంపే సందర్భంలో చెంగాలమ్మకి, తిరపతి వెంకన్నకు దణ్ణంపెట్టి పంపటం అనేది శాస్త్రవిజ్ఞానాన్ని అపహాస్యం చెయ్యటమేనని విశదీకరించారు. అలాగే యూనివర్శిటీలలో విజ్ఞానాన్ని అందించవలసిన ప్రొఫెసర్లు అజ్ఞానాన్ని భోదిస్తున్నారని, బాబాలు స్వాములు ప్రజల ధనమాన ప్రాణాలను దోచు కుంటున్నారని, ఉదాహారణలతో చెప్పారు. హేతువాద ఆలోచనా విధానము చార్వాకుల కాలంనుండి, వేమన నుండి, త్రిపురనేని రామస్వామి, పెరియార్ రామస్వామి, పూలె, నారాయణగురు వరకు ఎలా దేశంలొ ప్రచారం జరిగింది. ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్రగౌరవాధ్యక్షులు అన్న నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరు మూఢ నమ్మకాలను వదులుకోవాలని సందేశం ఇచ్చారు. వక్తలును ఎంసియై వేదిక మీదికి ఆహ్వానించగా, కార్యక్రమానికి చిడిబోతు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించాడు. ఇంకా ఈసభలో సిపిఐ చౌదరి, భూపతిరావు, అడ్వకెటే పోతినేని వెంకటేశ్వర్లు, సర్దార్, సుబ్రహ్మణ్యం మొదలైన వారు పాల్గొన్నారు.

జగన్ మోహన్‌రెడ్డికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు

ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

బుక్‌లెట్‌లు పంపిణీ చేస్తున్న బుర్ర తదితరులు

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అని కనిగిరి శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని నర్రమారెళ్ళ పంచాయతీ సుబ్బక్కపల్లి, చెంచురెడ్డి పల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు, జడ్పిటిసి చిప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, సచివాలయం మండల కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా, వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం తదితర నాయకుల తో కలిసి ఇంటింటా లబ్ధి వివరాలతో కూడిన బుక్లెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతముగా సంక్షేమాన్ని అందిస్తూ నవ్యాంధ్రప్రదేశ్ ను ప్రగతి పదములో నడిపిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక తమకు ఇష్టం వచ్చినట్లు అర్థం, పర్థం లేని విమర్శలకు దిగుతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా, నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు.

రైతు సంఘం నాయకుడికి పరామర్శ

విశాలాంధ్ర- కంభం : రైతు సంఘం నాయకుడు ధాకాల పుల్లయ్య ఇటీవల కాలంలో ఊపిరితిత్తుల సమస్యవలన ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆదిఆరం సమయంలో సీపీఐ పార్టీ నాయకు ఆయన వద్దకు వెళ్లి పరామర్శించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమయానికి తిండి, పళ్ళు, పల హారాలు, తీసుకోవాలని, సమయానికి మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ పరమర్శలో గిద్దలూరు నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి, కశీనబోయిన. వెంకట రమణ, సహాయ కార్యదర్శి జోసెఫ్,గిద్దలూరు నియజకవర్గ ఏఐటీయుసి కార్యదర్శి ఆర్.యోగయ్య,కంభం మండల కన్వీనర్ ఏలం.శ్రీనివాస్, రైతు సంఘము అధ్యక్షుడు జక్కా.అంకయ్య పాల్గొన్నారు.

సుభాషిణికి ఉత్తమ అధ్యక్షురాలిగా అవార్డు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షురాలు ఐ.సుభాషిణికి ఉత్తమ అధ్యక్షురాలిగా అవార్డ్ లభించింది. 2022-23 సంవత్సరానికి గాను ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ అవార్డ్ అందజేశారు.

లోకేష్ పాదయాత్రలో పాల్గొనండి

విశాలాంధ్ర -వెలిగండ్ల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రకు ప్రజల భారీగా పాల్గొనాలని టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని గుడిపాటి పల్లి, నాగులవరం, పందువ, జాల్లపాలెం, రాళ్లపల్లి ఇమ్మడి చెరువు, తదితర గ్రామాలలో తిరిగి యువగలం పాదయాత్రను లో టిడిపి కార్యకర్తలు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నటువంటి ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ పాదయాత్ర ఈనెల 18న కనిగిరి కి చేరుకోనున్నందున అన్ని వర్గాల ప్రజల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, ఉపాధ్యక్షులు మొటాటి సుబ్బారెడ్డి, కారంపూడి వెంకటేశ్వర్లు, కీసర రమణారెడ్డి, శెట్టి రామచంద్రయ్య తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు తరలిరండి

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు యువగళం పాదయాత్ర గంగ దగ్గరకు చేరుకుంటున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు హనుమంతునిపాడు మండల ప్రజలం దరూ పెద అలవలపాడు పంచాయతీ పరిధిలోని పాలేటి గంగ దేవస్థానం దగ్గర యువ గళం రథసారధి లోకేష్‌కి ఘనంగా స్వాగతం పలికేందుకు మండల ప్రజలందరూ రావాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో పాదయాత్ర ప్రారంభమై మంగళవారం సాయంత్రం పెద అలవలపాడు పాలేటి బ్రిడ్జి వద్దకు చేరుకుంటుందని అక్కడ లోకేష్ బస చేస్తారని మరుసటి రోజు అనగా బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి పాదయాత్ర ప్రారంభమై రాత్రి 10 గంటలకు శంఖవరం సమీపంలో ఏర్పాటు చేసిన బసవద్దకు లోకేష్ చేరుకుంటారని మండలంలోని 23 పంచాయతీల పరిధిలోని 90గ్రామాల ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులందరు కలసి 18,19,20 తేదీన జరిగే యువగళం పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు.

లోకేష్ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు

- యువగళానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం
- ఏర్పాట్లను పరిశీలిస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర -కనిగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను జయప్రదం చేసేందుకు ఆ పార్టీ నేతలు సన్నద్ధం మవుతున్నారు. పెద్ద ఎత్తున జన సమీకరణలకు ఏర్పాట్లు చేస్తున్నారు. నారా లోకేష్ ఈనెల 18వ తేదీ కనిగిరి నియోజకవర్గంలోకి సాయంత్రం 4.00 గంటలకు గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద స్వాగతం పలకనున్నారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఉగ్ర నరసింహారెడ్డి గ్రామాల్లో పర్యటిస్తూ ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు కలిసి పాదయాత్రకు జన సమీకరణ కోసం తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. యువగళం సారథి నారా లోకేష్ స్వాగతం పలకడంతో పాటు పాదయాత్ర, బహిరంగ సభకు భారీ జన సమీకరణ లక్ష్యంగా నాయకులు ప్రధానంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని అందుకు అవసరమైన వాహనాలను ఏర్పాటుపై చొరవ చూపుతున్నారు.ఇప్పటికే మహిళలు కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని తెలుగు మహిళలు గ్రామాల్లో ప్రచారం చేస్తూ మహిళలని బొట్టుపెట్టి ఆహ్వానం అందిస్తున్నారు.

బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

కనిగిరిలో ఈనెల 20వ తేదీ పామూరు బస్టాండ్ లో జరుగు నారా లోకేష్ యువగళం బహిరంగ సభకు కనిగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా తరలిరావాలని ఉగ్ర పార్టీ శ్రేణులకు సంకేతాలు అందజేశారు. ఆ దిశగా గ్రామాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కార్యకర్తలను, పార్టీ సానుభూతిపరులను కలిసి పాదయాత్రకు ఆహ్వానం అందిస్తున్నారు.

లోకేష్ పర్యటన ఇలా...

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర కనిగిరి నియోజకవర్గం లోకి 18వ తేదీ పీసీపల్లి మండలం గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద స్వాగతం పలుకుతారు. అనంతరం అక్కడ నుంచి పాదయాత్ర మొదలై అలవలపాడు సమీపంలో బ్రిడ్జి వద్ద రాత్రి విశ్రాంతి తీసుకుంటారు. 19వ తేదీసాయంత్రం 3.00 గంటలక పెద అలవలపాడు బ్రిడ్జి నుంచి పాదయాత్ర ప్రారంభం అయ్యి రాత్రి కనిగిరి మునిసిపాలిటీ శంఖవరం వరకు సాగుతుంది. 20వ తేదీ సాయంత్రం 3.00 గంటలకు ప్రారంభం అయ్యి సాయంత్రం 4.00 గంటలకు కనిగిరి చర్చి సెంటర్‌లో బహిరంగ సభ. అనంతరం పాదయాత్ర మొదలై నందన మారెళ్ళ వద్ద ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ అనంతరం యడవల్లి క్రాస్ రోడ్డు రాత్రి బస చేస్తారు. 21 వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు యడవల్లి క్రాస్ రోడ్డు నుంచి పాదయాత్ర ప్రారంభం అయ్యి మార్కాపురం నియోజకవర్గంలోకి ప్రవేశించును.

బొట్టు పెట్టి తెలుగు మహిళల ఆహ్వానం

కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాల్లో తెలుగుదేశం పార్టీ మహిళలు కుటుంబాల శుభకార్యాలకు పిలిచిన విధంగా యువగళం పాదయాత్రకు ప్రజలను తెలుగు మహిళలు వినూత్న రీతిలో ఆహ్వానిస్తున్నారు. తెలుగు మహిళలు దాదాపు 20 బృందాలుగా ఏర్పడి బజారులో, పలు కాలనీలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానించారు. 18, 19, 20 తేదీల్లో కనిగిరి మండలంలో జరిగే లోకేష్ పాదయాత్ర, బహిరంగ సభను జయ ప్రదం చేయాలని కోరుతున్నారు.

అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర - పుల్లల చెరువు : ప్రభుత్వం అసైన్డ్ భూములను పంపిణీ చేసి ఇరవై సంవత్సరాలు అయితే ఆభూములు కలిగిన యజమానులకు పూర్తి హక్కులు లభిస్తాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు.సురేష్ అన్నారు. మండలంలోని శత కోడు సచివాలయ పరిధిలో రెండవరోజు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. వైసిపి నాయకులు, గ్రామస్తులు మంత్రి సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. మంత్రి సురేష్ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల ద్వారా అందించిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ,గతంలో అసైన్డ్ భూములలో పంటలు పండించుకొనేందుకే హక్కు ఉండేదని,కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి ఇరవై ఏళ్ళ దాటిన అసైన్డ్ భూములకు పూర్తిహక్కులు కల్పించడం శుభ పరిణామ మన్నారు. ఏ ప్రభుత్వం తీసుకొని నిర్ణయం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తీసుకున్నా రన్నారు. అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పించడం,పేద,బడుగు,బలహీన వర్గాలపై ముఖ్యమంత్రికి ఎంత శ్రద్ధ ఉందొ ఇట్టే అర్ధమౌతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నవరత్నాలతో పాటు. మరెన్నో సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి పేద, బడుగు, బలహీనవర్గాల ఆర్థికాభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్షా కార్యక్రమం జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వపాలన లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. జన్మభూమి కమిటీలు పెట్టి టిడిపినాయకులు దోచు కున్నారన్నారు. వాలంటీర్ల గురించి టిడిపి,జనసేన పార్టీలు తప్పుడు ఆరోపనలు చేయడం సిగ్గుచేటన్నారు నిస్వార్ధంగా,ఎలాంటి లాభాపేక్షలేకుండా ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్ డివో సాయికుమార్, తహసిల్దార్ దాసు, ఎంపిడివో మరియదాసు, ఈవోఆర్డి బాలునాయక్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల.శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బోగోలు. వెంకటసుబ్బారెడ్డి, ఎంపిపి లాజర్,జడ్పిటి సి.వాగ్యానాయక్, సర్పంచ్ పి.జ్యోతి, వైసీపీ నాయకులు పి.యోహాను, పి.పోలిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఏడుకొండలు, అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన ఐక్యవేదిక సభ్యులు

విశాలాంధ్ర - చీరాల : తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు ఎక్కడ పనిచేసిన అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను పొందుతూ, పేరు తెచ్చుకుంటాడని, అధికారుల మన్ననలు పొందారని ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి బాబు అన్నారు. ఆదివారం తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు చీరాల వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీస్ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు చీరాలలోని తహసీల్దార్ కార్యాలయంలో సన్మానించారు. అనంతరం జ్యోతిబాబు మాట్లాడారు.

కొనకనమిట్ల ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య

విశాలాంధ్ర- కొనకనిమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్ల లోని ఎస్సీ కాలనీలలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు సాగర నీటి సరఫరా నిలిచిపోయి 15 రోజులు కావస్తుంది చేతిపంపులకు మరమ్మతులకు గురికావడంతో డిప్ బోరు కూడా లేకపోవడంతో తాగునీటికి వాడుకునేందుకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఏ ఏ పాఠశాల ప్రధాన బజారు లో చేతి పంపులు డీప్ బోరు కూడా లేకపోవడంతో వాడుకునేందుకు కూడా నీరు లేక కొనుగోలు చేయాల్సి వస్తుందని ఆ బజారుకు చెందిన జో బాబు చిన్నయ్య కాలేబు పలువురు మహిళలు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని నీటి సమస్య తీర్చేందుకు డిప్ బోరుఏర్పాటు చేయాలని లేదా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని వేడుకుంటున్నారు.

జనసేన కోసం సైనికుడిలా పనిచేస్తా

విశాలాంధ్ర-మంగళగిరి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని వైసీపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తన అనుచరులను పరిచయం చేశారు. ఆదివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పార్టీ రాజకీయ వ్యవ హారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం పంచకర్ల రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ భావజాలం, రాష్ట్ర శ్రేయస్సు కోసం పవన్ కళ్యాణ్ పడుతున్న తపన చూసి తాను కూడా ఒక సైనికుడిలా ఆయన వెంట నడవాలని నిర్ణయించుకున్నానన్నారు. అదే విషయం ఆయనతో చెప్పానని, 20వ తేదీన అనుచరులతో మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాల యానికి వచ్చి పార్టీలో చేరతానని వెల్లడించారు. పార్టీ ఉన్నతి కోసం కృషి చేస్తానని, పవన్ కళ్యాణ్ ఎలాంటి బాధ్యతలు అప్పగించినా నూటికి నూరుపాళ్ళు న్యాయం చేస్తానని అన్నారు.

అక్షయపాత్ర ఫౌండేషన్ కార్యకలాపాలను పరిశీలించిన అంబటి రాయుడు

విశాలాంధ్ర-మంగళగిరి : నగర పరిధిలోని అక్షయ పాత్ర ఫౌండేషన్ కార్యకలాపాలను ప్రముఖ క్రీడాకారుడు అంబటి రాయుడు పరిశీలించారు. అక్షయపాత్ర ఫౌండేషన్ మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయన ప్రశంసించారు. తాను ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదని, ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఈ ప్రాంతంలో ఉన్న సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్‌ను అన్ని కలిసి వారి కార్యకలాపాలను సలహాలు, సూచనలను స్వీకరిస్తున్నారని అంబటి రాయుడు తెలిపారు.

వైఎస్సార్ షాదీ తోఫా అమలుపై హర్షం

విశాలాంధ్ర-దుగ్గిరాల : పేద ముస్లిం ఆడబిడ్డల పెళ్లికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ షాదీ తోఫా పథకాల ఆర్థిక సాయన్ని రాష్ట్రంలోని నూర్ బాషా, దూదేకుల, పింజరి, లద్దాఫ్ ముస్లింలకు కూడా రూ.లక్ష వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించి, తాజాగా ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే అజెండాగా పెట్టుకుందన్నారు.

నకిలీ లోన్ యాప్‌లతో అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : నకిలీ లోన్ యాప్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ సూచించారు. చాల ఫేక్ లోన్ యాప్ వారు సులువుగా, వెంటనే రుణాలు ఇస్తున్నామని డబ్బు అవసరాలు కొంతమంది ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్థులను ఆకర్షిస్తారని, ఆ రుణాలు తీసుకునేటప్పుడు యాప్ లో ఉన్న టెర్మ్స్ %ఉ% కండిషన్ లు చదువుకోకుండా అంగీకరించడం, తీరా రుణాలు తీసుకున్నాక అధిక వడ్డీ మరియు వివిధ అసంబద్ధమైన చార్జీల పేరిట యాప్ నిర్వాహకులు రుణ గ్రహీతల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్ళకు పాల్పడుతున్నారని, అధిక మొత్తంలో వడ్డీ చెల్లించినా కూడా వారి ఫోన్ల నుండి సేకరించిన ఫోటోలు మార్ఫింగ్ చేసి వాటిని వారి ఫోన్లోని కాంటాక్ట్ నంబర్లకు పంపిస్తామని బెదిరిస్తూ విపరీతమైన మానసిక వేధింపులకు పాల్పడతారని, దాంతో సమాజంలో పరువు ప్రతిష్ఠలు పోతాయని ఆందోళన చెంది క్షణికవేశంతో ప్రాణాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ముఖ్యంగా చదువుకుంటున్న యువత, మహిళలు ఈ ఆన్ లైన్ మరియు ఇన్ స్టాంట్ లోన్ యాప్‌ల పట్ల ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని, అనధికార లోన్ యాప్ లను ఇన్స్టాల్ చేసేటప్పుడు మీ యొక్క కాంటాక్ట్స్, మీడియా, గ్యాలరీ, కెమెరా లకు సంబంధించి ఎటువంటి పర్మిషన్స్ ఇవ్వొద్దని, కేవలం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి గుర్తింపు పొందిన బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల వద్ద వ్యక్తిగతంగా హాజరై మాత్రమే రుణాలు తీసుకోవడం మంచిదని తెలియచేసారు. ఒక వేళ ఎవరైనా యాప్ డౌన్ లోడ్ చేసుకుని లోన్ పొంది తిరిగి చెల్లించిన ఇంకా చెల్లించాలని ఋణాలు ఇచ్చే యాప్‌ల ప్రతినిధులు ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడి, వేధింపులు, బెదిరింపులకు పాల్పడితే ఎటువంటి అఘాయిత్యాలు చేసుకోకుండా మనోధైర్యంగా ఉండాలని, తక్షణమే పోలీసులకు లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చేయండి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - బల్లికురవ : గుంటూరులోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఆదివారం మండల కేంద్రమైన బల్లికురువ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్లు కృష్ణ శ్రవంత్ (ఆర్తో) అమూల్య (న్యూరో) బాలాజీ (జనరల్) 232 మందికి సాధారణ వైద్య పరీక్షలతో పాటు గుండె,నరాలు,మెదడు,ఎముకలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గుండె,నరాలు సంబంధిత జబ్బులతో బాధపడుతున్న 45 మందిని వివిధ రకాల వైద్య పరీక్షలు కొరకు గుంటూరుకు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పొగాకు ఉత్పత్తులకు, ఆల్కహాలుకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ వాకింగ్, వ్యాయామం చేయడం ద్వారా తరచూ ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ క్యాంపులో ఆదిత్య హాస్పిటల్ మేనేజ్మెంట్ సిబ్బంది గోపాలకృష్ణ ఉన్నారు.

21న పాదయాత్రను విజయవంతం చేయాలి

- టీడీపీ ఇన్‌చార్జి కందుల

విశాలాంధ్ర -కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలో ఈనెల 21 22వ తేదీ జరగనున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువ గళంపాదయాత్ర ను విజయవంతం చేయాలని మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు ఆదివారం మండల కేంద్రమైన కొరకలమిట్ల మండలంలోని గొట్లగట్టు గ్రామాల్లో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు నాకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నేను బ్రతుకుతానని అనుకోలేదు ఆ భగవంతుడు దయవల్ల మీ అందరి ప్రార్థనలు ఆశీస్సులు వలన నేను బ్రతికి మీ ముందుకు రాగలిగేనని మీ సేవ చేసే భాగ్యం ఆ దేవుడు నాకు ప్రసాదించారన్నారు ఈనెల 21 తేదీ నుంచి అన్ని గ్రామాల్లో బిఎల్ఏలు ఓటర్ల జాబితాలను సరిచూసుకొని కొత్త ఓటర్లు ఉంటే చేర్పించాలని మన వారి ఓట్లు లేకపోయినట్లయితే వాటిని చేర్పించేందుకు కృషి చేయాలన్నారు నాయకులు కార్యకర్తలు విభేదాలను వెండి నాడి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు మన ప్రభుత్వం వచ్చినట్లయితే వెలుగొండ జలాలు మార్కాపురం నియోజకవర్గ ఏర్పాటు తోపాటు మన ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు యువ గళం పాదయాత్రలో లోకేష్ ద్వారా హామీ ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు పాదయాత్రకు మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు నాయకులుకార్యకర్తలు అభిమానులు సైనికుల పని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎం బాబురావు, ఏఎంసీ మాజీ ఏఎంసిచైర్మన్ చప్పిడి రామలింగయ్య, మాజీ అధ్యక్షుడు కే నరసింహ రావు, వేంపాటి శ్రీకాంత్ రెడ్డి, కాశిరెడ్డి, భాషాపతి నాయుడు పెరికేసుకుదేవ్, పరిటాల సుబ్బయ్య ఏది బాటి వెంకట లక్ష్మీనారాయణ చౌదరి, వేముల శ్రీను సాల్మన్ భీమాంజనేయరెడ్డి కే నర్సరీ ముక్కాల శ్రీనివాసులురెడ్డి, ముప్పా కాటమరాజు దేవిడ్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మేయర్

విశాలాంధ్ర-గుంటూరు : నగరంలోని శ్మశానాలను ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దుతామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. ఆది వారం నగరంలోని శ్రీనివాసరావుపేట కైలాస భూమి హిందూ స్మశానవాటికలో రూ.1.30 కోట్లతో గ్యాస్ క్రిమి టోరియం నిర్మించుటకు గుంటూరు పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు నగరంలో స్మశాన వాటికల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా మని, ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. శ్రీనివాసరావుపేట శ్మశాన వాటికను 8 డివిజన్ల లోని సుమారు లక్ష మంది ప్రజలు వినియోగిస్తున్నారని, ఈ నేపథ్యంలో రూ.5.75 కోట్లతో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రూ.1.30 కోట్లతో గ్యాస్ క్రిమిటో రియం నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు కర్మకాండలు నిర్వహించుటకు బస్టాండ్ వద్ద గల సత్రాన్ని వినియోగిస్తున్నారని, ఇకనుంచి కర్మకాండలు శ్రీనివాసరావు పేట శ్మశాన వాటికలోనే నిర్వహించుటకు వీలుగా సత్రాన్ని కూడా నిర్మిస్తున్నామని తెలియచేశారు. స్మశాన వాటికలో వారి వారి సంప్రదాయాల ప్రకారం పుడుపూ, దహనం(కట్టెల), ఎలక్ట్రికల్ దహన యంత్రం (క్రిమిటోరియం) ఏర్పాటు చేసి అంతిమ సంస్కారాలు నిర్వహించుటకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. స్మశాన వాటికలో పార్థీవ దేహాలను కొన్ని రోజుల పాటు భద్రపరచుటకు ప్రత్యేకంగా ఐస్ మార్చురీ గదులు ఇతర బాక్సులు, పలు దేవతామూర్తుల విగ్రహాలు కూడా ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, గేదెల నాగ రంగమణి రమేష్, తేలుకుంట్ల హనుమాయమ్మ యోగేశ్వరరావు, కాంద్రుకుంట గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

మరియమ్మకు నివాసగృహం నిర్మించిన సూర్య శ్రీ ట్రస్ట్

విశాలాంధ్ర-ఒంగోలు : సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాషా ఆధ్వర్యంలో ఒంగోలు నగరం వాసు కాలనీ నివసిస్తున్న లక్ష్మీ పోగి వెంకమ్మ అలియాస్ మరియమ్మ ఒంగోలు అంజయ్య రోడ్డులో కృష్ణ టీ స్టాల్ నందు కప్పులు కడిగి జీవిస్తుంది పెద్ద వర్షం కారణంగా ఉన్న నివాసం గృహం పడిపోయి టాయిలెట్ రూమ్ లో సామాన్లు పెట్టి తల దాచుకుంటుంది ఈమె దీనగాధను ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ బాషా దృష్టికి తీసుకొచ్చారు. ఆమె పరిస్థితి అర్థం చేసుకొని దాతలు సహకారంతో రూ.1,70,000 ఖర్చుతో గృహ నిర్మాణాన్ని పూర్తి చేశారు ఈరోజు షేక్ సత్తార్ భాష షహనాజ్ దంపతుల కుమార్తె మహి ప్రారంభించి గృహాన్నిఆమెకు అందజేశారు ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ సూర్యశ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆ కాలనీవాసులు సమక్షంలో కేక్ కట్ చేసి మరియమ్మచే గృహప్రవేశం చేయించి అందరికీ విందు భోజనం ఏర్పాటు చేసి ఆమెకు వసతిని ఏర్పాటు చేసి మానవత్వం చాటిన సర్దార్ కు అభినందనలు తెలిపారు.ట్రస్ట్ గౌరవ సభ్యులు మండవసుబ్బారావు మాట్లాడుతూ ఏ ఆధారం లేని నిజమైన పేదలకు శ్రీ సూర్య ట్రస్ట్ అండగా ఉంటుంది అని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహలు షేక్ షహనాజ్. సర్దార్ బాషా దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. తన్నీరు సురేష్, ఒంగోలు మురళీకృష్ణ, నయనాల వేణుగోపాల్. నేరెళ్ల శ్రీనివాసరావు.బొడ్డపాటి వెంకట్. మేడికొండ సుబ్బారావు. చౌదరి. వాసు కాలనీవాసులు ఈ గృహప్రవేశంలో పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఓట్లు తొలగింపు: డేగల

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్య లో తమ పార్టీకి చెందిన సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లు తొలగిస్తున్నారని టీడీపీ నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆరోపించారు. ఆదివారం అర్బన్ పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటు హక్కును తొలగిస్తూ, జగన్ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతి రేక చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో రాష్ట్రంలో లక్షల సంఖ్యలో టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారన్నారు. ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితా ప్రకారం రాష్ట్రంలో ఇప్పటికే దాదాపు పది లక్షల ఓట్లు తొలగించి నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే జగన్ రెడ్డి ప్రతిపక్షాల ఓట్లను ప్రత్యేకించి పార్టీకి చెందిన సానుభూతిపరులు, కార్యకర్తల ఓట్లను తొలగి స్తున్నారని మండిపడ్డారు. ఓటర్లకు కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా వలంటీర్ల ద్వారా ఇష్టానుసారంగా ఓట్లు తొలగిస్తున్నారని మండిప డ్డారు. నిజాయితీగా ప్రజాక్షేత్రంలో గెలిచే దమ్ము లేక జగన్ ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నారన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా ఉండే ఓట్లు మాత్రం ఎక్కడా కూడా తొలగించడం లేదన్నారు. కొంతమంది బూత్ స్థాయి అధికారులు వైసీపీ నాయకులతో కుమ్మక్కై వలంటీర్ల సహకారంతో పెద్దఎత్తున ఓట్లు తొలగిస్తున్నారన్నారు. దొంగ ఓట్ల నమోదు, ప్రతిపక్షాల ఓట్లు తీసివేతలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను ఇటీవల కేంద్ర ఎన్నికల కమీషన్ ఢిల్లీకి పిలిచి చివాట్లు పెట్టారంటే సమస్య తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు వజ్రాయుధమైన ఓటు హక్కును పౌరులకు లేకుండా చేస్తున్న దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జగన్ రెడ్డికి ప్రజాస్వామ్యంపై ఏమాత్రం గౌరవం ఉన్న ఇలా దొంగ మార్గంలో గెలవాలన్న ఆలోచనలు వదలాలన్నారు.

టైగర్ నాగేశ్వరరావు సినిమా చిత్రీకరణ ఆపాలి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : సువార్టుపురం గిరిజనుల మనోభావాలు, ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా చిత్రీకరణ జరుగుతున్న టైగర్ నాగేశ్వరరావు, సువార్టుపురం దొంగ సినిమాను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ బాపట్ల మండలం స్టువర్టుపురం జాతీయ రహదారిపై ఎరుకుల హక్కుల గిరిజన పోరాట సమితి నాయకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎరుకుల హక్కుల గిరిజన పోరాట సమితి నాయకులు చుక్క పాల్ రాజ్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం మా స్టువర్టుపురం గ్రామంలో ఎవరో కొంతమంది దొంగతనాలకు చేసేవారని కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో మా గ్రామంలో ఏ ఒక్కరు కూడా దొంగతనాలు అనే వాటికి తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తుంటే మా గ్రామం దొంగల గ్రామంగా చిత్రీకరణ చేస్తున్నారన్నారు. ఈలాంటి సినిమాల వల్ల మా గ్రామానికి ఎంతో చెడ్డపేరు వస్తుందన్నారు. మేము గాని మా పిల్లలు గాని ఇతర నగరాలకు వెళితే తలెత్తుకోలేని పరిస్థితి మా గ్రామ ప్రజలకు పడుతుందన్నారు. మా గ్రామంలో ఎంతోమంది ప్రభుత్వ ఉన్నత అధికారులు ఉన్నారని తెలిపారు. సినీ ఇండస్ట్రీలో సినిమాలు తీసుకోవాలంటే మారిన మా ప్రశాంతమైన వాతావరణాన్ని చూపించాలని కోరారు. మా రాబోయే తరాలకు మీరు మా పాత గ్రామ స్టోరీలను తీసుకువచ్చి చూపించడం మంచి పద్ధతి కాదని గ్రామస్తులు తెలిపారు. మా గ్రామం లో గతంలో కనీసం మా పిల్లలకు పెళ్లిళ్లు కూడా కానీ పరిస్థితి ఉండేదన్నారు. ఎక్కడికైనా ప్రైవేట్ కంపెనీలకు వెళ్లి ఉద్యోగం చేద్దామంటే స్టువర్టుపురం గ్రామం అని తెలిసిన వెంటనే ఆ వ్యక్తిని ఉద్యోగం నుండి తీసివేస్తే పరిస్థితులు గతంలో ఉండేవి అన్నారు. వెంటనే టైగర్ నాగేశ్వరరావు, స్టువర్టుపురం దొంగ రెండు సినిమాలను నిలుపుదల చేయాలన్నారు. సినిమాలను నిలుపుదల చేయకపోతే స్టువర్టుపురం గ్రామస్తులంతా కలసి సినిమా డైరెక్టర్లు, నిర్మాతలకు, తమదైన శైలిలో బుద్ధి చెప్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం నందు భాస్కర్, కాంతారావు, రామారావు, రాము, జోసఫ్, వేణు,మరియా బాబు, శ్రీకాంత్, కేశవ గాంధీ, సంజీవరావు, ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డల భవిష్యత్తు కోసం టీడీపీని గెలిపించండి

- టీడీపీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - కర్లపాలెం : బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ కోరారు. మండలంలోని పెదగొల్లపాలెం పంచాయితీ గాంధీనగర్, నక్కలవారిపాలెం గ్రామాల్లో ఆదివారం ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట, భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టోపై ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో నాయకులతో కలిసి పర్యటించి మహిళలకు ప్రాధాన్యత ను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి ఇచ్చి కరపత్రాలు అందజేసి ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న చేయనున్నానని మీ ఆశీర్వాదం కోసం నా తోబుట్టువుగా భావించి పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సులు కోసం వచ్చానని తెలిపారు. మహిళలకు ఆస్తిలో వాటా హక్కు కల్పించిన ఎంతో మంది మహిళలకు రాజకీయంగా, ఆర్థికంగా సామాజిక గౌరవం కల్పించిన తెలుగుదేశం పార్టీ అన్నారు. చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారెంటీ మెనిఫెస్టో లో చెప్పిన విధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళా శక్తి, యువ గళం, బీసీ లకు రక్షణ చట్టం, అన్నదాత పథకాలను అమలు చేయడంతో పాటు, పేదలను ధనవంతులుగా చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్, రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి రాష్ట్ర అభివృద్ధి కి సహకరించాలని నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు. నక్కలవారిపాలెంకు చెందిన వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పోతుల సునీత పిచ్చి వాగుడు మానుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : మీ నాయకుడి దగ్గర మెప్పు కోసం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు కుటుంబ సభ్యుల జోలికి వచ్చిన, పిచ్చి వాగుడు వాగిన తగిన బుద్ధి చెబుతామని తెలుగు మహిళా పార్లమెంటు నాయకురాలు పల్లం సరోజిని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసి దిష్టిబొమ్మను దహనం చేసిన వైసీపీ మహిళ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత చర్యలను నిరసిస్తూ తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సునీత దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ పటంలో నిలిపి విభజిత రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబును విమర్శించే స్థాయి,అర్హత పోతుల సునీతకు లేవన్నారు. ఎక్కడో తెలంగాణలో మారుమూల ప్రాంతంలో ఉన్న నీకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఓడిపోయిన ఎమ్మెల్సీ, రాష్ట్ర తెలుగు మహిళ పదవి ఇచ్చి రాజకీయ భిక్ష పెట్టిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. నేడు అనుభవిస్తున్న పదవులు, ఈ హోదా అన్ని చంద్రబాబు పెట్టిన భిక్షనే విశ్వాసం కూడా లేకుండా గతం మరిచి ఆయననే విమర్శించడం సిగ్గుచేటన్నారు. మహిళలకు చంద్రబాబు నాయుడు ఎంత ప్రాధాన్యత ఇస్తారని మహిళల సంక్షేమం కోసం ఎంతగా కృషి చేశారో రాష్ట్రంలో ఉన్న మహిళలు అందరికి తెలుసన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళ శక్తి పేరుతో మహిళల కోసం ప్రవేశపెట్ట బోయే సంక్షేమ పథకాలు చూసి మీకు వెన్నులో వణుకు పుట్టి ఇలా అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు.

వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బల్లికురవ : అబద్ధపు హామీలతో అధికారం చేపట్టి నెరవేర్చకపోగా ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆదివారం మార్టూరు మండలంలోని జొంతాళిలోని గొట్టిపాటి అతిథి గృహం నందు నక్కబొక్కలపాడు,గుంటుపల్లి గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టోను ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని, వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, బూత్ కన్వీనర్లు, కుటుంబ సారధులు, ఓటరు లిస్టులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తతతో వ్యవహరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వంపై చేసే పోరాటంలో పార్టీ కార్యకర్తలకు నాయకులు అండగా నిలవాలన్నారు. రైతుల సమస్యలు, నిత్యావసర ధరల పెరుగుదల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ పథకాలలో కోత గ్రామాల్లో పాఠశాలల మూసివేత నిర్ణయాలపై ప్రజలకు వివరించి క్షేత్ర స్థాయి పోరాటాలు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు నెలకు 200 యూనిట్లు విద్యుత్ వినియోగం ఉచితమని నాడు ప్రతిపక్షంలో హామీ ఇచ్చి నేడు వారిపై మోయలేని కరెంటు చార్జీలు వేయడం జగన్మోహన్ రెడ్డి మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మహిళలను నమ్మించి ఓట్లు వేసుకొని ఇప్పుడు నకిలీ మద్యంతో వారి మంగళ సూత్రాలను తెంపుతున్నారని ఆయన మండిపడ్డారు. పిచ్చి బ్రాండ్లతో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ టీచర్లను మద్యం షాపుల ముందు నిలబెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. సంపద సృష్టించడం చేతకాక మంచినీటి పన్ను చెత్త పన్ను ఇంటి పన్ను అంటూ రకరకాల పన్నులు పెంచుకుంటూ పోతూ కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. నాడు అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమన్వయ పరచుకుంటూ పరి పాలన సాగించిన పరిపాలనాదక్షుడు చంద్రబాబు నాయుడు అని గుర్తు చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మించుకోవడం కోసం చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కే ఇజ్రాయిల్, మండల తెలుగు యువత దూళిపాళ్ల హనుమంతరావు, గుంటుపల్లి ఎంపీటీసీ ధూళిపాళ్ల శ్రావణి పున్నారావు, సీనియర్ నాయకుడు మలినీడి గోవిందరావు, దర్శి రామస్వామి, దూళిపాళ్ల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రోశయ్య కాలనీలో పోలీసు కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోశయ్య కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ను జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించారు.ఈ కార్డన్ సెర్చ్ లో అనుమానిత 8 ద్విచక్ర వాహనాలను, 4 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయిని ఉక్కు పాదంతో అణచి వేస్తాము అని అన్నారు.గంజాయి సంబంధిత కేసులలో ముద్దాయిలుగా వున్న 156 మందిపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసినట్లు తెలిపారు. గంజాయిని సేవించే వారిని ఇప్పటివరకు బాధితులుగా కౌన్సిలింగ్ నిర్వహించామని ఇక నుండి అరెస్ట్ చేసి జైలుకు పంపుతామని అన్నారు. మత్తుపదార్థాల విషపు కూపంలో కూరుకు పోకుండా విద్యార్థులలో చైతన్యం తీసురావడానికి జిల్లాలో 51 కళాశాలల్లో సంకల్పం కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ పి.మహేష్ సూచనలతో చీరాల డి.ఎస్.పి ప్రసాద్ రావు పర్యవేక్షణలో చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ సారధ్యంలో చీరాల సెబ్ సిఐ, ఎస్.ఐ లు, చీరాల 2 వ, 1వ పట్టణ పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ లు, కారంచేడు, చీరాల రూరల్ ఎస్.ఐ లు 55 మంది పోలీస్ సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయిపై ఉక్కుపాదం మోపి గంజాయి, నాటుసారా కట్టడికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నా మన్నారు. గంజాయి విక్రయించే వారు విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని విక్రయాలు జరిపే అవకాశం ఉండడంతో, విద్యార్థులకు గంజాయి సేవించడం వలన కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించే సంకల్పం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించి, డ్రగ్స్ కు దూరంగా ఉంటామనే ప్రతిజ్ఞ చేయిస్తున్నామని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు డిమాండ్

శిక్షణా తరగతులలో మాట్లాడుతున్న పూనాటి

విశాలాంధ్ర-ఒంగోలు : సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు 2వ రోజు ఒంగోలు సుందరయ్య భవన్లో కొనసాగాయి.. ఈ తరగతులకు ముఖ్య ఉపన్యాసకులుగా పూనాటి ఆంజనేయులు, ఆర్.రఘు పాల్గొన్నారు. పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో మున్సిపాలిటీలో జరుగుతున్న టిట్కో ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు అన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణం సగం కూడా నిర్మాణానికి నోచుకోలేదని చెప్పారు. ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, చీమకుర్తి,గిద్దలూరు, పొదిలి, దర్శి, మున్సిపల్ పట్టణాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి ఉద్దేశించిన మంచినీటి పథకాలకు జగనన్న ప్రభుత్వ నిధులు కేటాయించలేదని విమర్శించారు, మార్కాపురం మెడికల్ కాలేజీ, ఒంగోలు రిమ్స్ సూపర్ స్పెషాలిటీ, ప్రకాశం యూనివర్సిటీ నిర్మాణాలు వేగంగా జరగడం లేదన్నారు..అర్.రఘు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ పంపిణీ కార్యక్రమంలో ఏండ్ల తరబడి వివిధ రకాల ప్రభుత్వ భూములలో సాగులో ఉన్న వారందరికీ హక్కులు కల్పించాలన్నారు. తరగతులకు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి అధ్యక్షత వహించారు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్.మబూ,కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, వి. ఆంజనేయులు, సిపిఎం నగర్ కార్యదర్శి జి. రమేష్ మరియు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.